



"నా ముడి బాగా నచ్చిందా?" అంటూ వాసంతి పేపరు చదువుతున్న భర్తన

"ఊ" అన్నాడు గోపాలం పేపరునుండి తలపైకెత్తకుండానే

"ముడి సరిగ్గా వచ్చిందా? నాకేమో కొద్దిగా ప్రక్కకు వచ్చిందేమో నని

"లేదు సరిగ్గానే ఉంది"

"పూలు వంకరగా లేవుగదా?"

"లేదు"

వాసంతి పూలు సరిచేసుకునే నెపంతో మరికాస్సేపు భర్తముందే నిలబ

అత డా న్యూస్‌పేపరునుండి తలపైకెత్తనేలేదు తన ముడివైపు అతడు అనిఉంటాడనేది వాసంతికి తెలుసు

వాసంతి కనుబొమలు ముడివడ్డాయి తనఅందాన్ని, అలంకారాన్ని భర్త

స్నేహితురాళ్ళు భర్తస్నేహితులు అందరిదృష్టినీ ఆకర్షిస్తున్న ఆమె సౌంద

లేత గులాబిరంగు నైలాన్‌చీర కట్టుకుని, నల్లటిజరీఅంచు పట్టుజాకెట్టు వే

వాసంతి భర్తముందు ఒక్క నిమిషం మాట్లాడకుండా నిల్చుని తన అలంకా

"ఓహో! వారు ఇప్పుడు నావైపు ఒక్కసారిచూస్తే!"

గోపాలంమాత్రం పేపరునుండి తలెత్తనేలేదు అతడు జనరల్ ఎన్నికలగురించి

"ఏమండీ అలా వెళ్ళొద్దామా?" వాసంతి ఊరుకోలేక అడిగింది.

"ఎక్కడికి?" అంటూ పేజీ త్రిప్పాడుగోపాలం.

"ఎక్కడికైనాసరే"

"అంటే?"

"అబ్బా! నాకు చాలా విసుగ్గా ఉందండి ఇల్లుకదలి ఎన్నిరోజులో అయింది

గోపాలం వాసంతిమాటలకు అవుననలేదు, కాదనలేదు పేపరు మ

దగ్గరకు వెళ్ళి "ఇక వెడదాం" అన్నాడు

'తాళం తెస్తాను' అంటూ వాకిలికివేసే పెద్దతాళంకప్ప తేవటానికి ల

తను ఎంతసేపటికీ రాకపోవటం చూసి భర్తలోపలికి వస్తాడని ఆశించిందా

కాని గోపాలం శాంతమూర్తిలా గేటును చేతితోపట్టుకుని వీధిలోకి చూస్తూ

కిటికీతెరలోనుండి ఆమెకు కనిపిస్తూనేఉంది.

ందు నిల్చుంది.

స్తోంది. అవునా?"

ంది.
ాసికూడా ఉండదు తన ప్రశ్నకు ఏదో ఒక జవాబు చెప్పాలి గనుక 'సరిగ్గా ఉంది'

లెత్తి చూసి మెచ్చుకోవాలని ఆమెహృదయం ఆరాటపడుతూవుంది.
ర్యాన్ని మెచ్చుకోనిది ఒక్క గోపాలమే
కుని అందంగా అమరిన ముడిని నవ్వుతున్న గులాబుల పూలతో అలంకరించింది.
మీదికి దృష్టి పోనిచ్చింది

ంతి శ్రద్ధతో చదువుతూనే ఉన్నాడు.

రోజు ఎక్కడికయినాసరే వెళ్ళాల్సిందే నగే అలా షికార్లో ద్దాంరండి. "
తోడి షర్టు వేసుకున్నాడు చెప్పులు తొడుక్కొని ఆమెకన్నాముందే తలుపు

కి వెళ్ళింది వాసంతి తాళంకప్ప తీసుకుని గదిలో అలాగే నిల్చుందివాసంతి

నిలబడ్డాడు ఇంటివైపుకైనా తిరగలే దా మహానుభావుడు. అతడలానిల్చున్నది



భార్య సిందుకింత ఆలస్యం చేస్తోందో అన్న కుతూహలం కూడా అతడికున్నట్లు కనిపించలేదు.

ఇక విధిలేక బయటికొచ్చింది వాసంతి. కావాలనే చెప్పులు పెద్దగా చప్పుడుచేసుకుంటూ మెట్లు దిగివచ్చింది.

కాని గోపాలందృష్టి ఇటులేదు. అతడి చూపుల ననుసరించి తనూ చూసింది. గోపాలం స్నేహితుడు రామం రావటం కనిపించింది.

అసలే తగ్గిపోతున్న వాసంతి ఉత్సాహం రామాన్ని చూసి పూర్తిగా దిగజారిపోయింది.

ఎక్కడికో వెళ్ళటానికి సిద్ధంగావున్న దంపతులను చూసి నవ్వుతూ, "నేను వచ్చినవేళ బాగు న్నట్లు లేదే," అన్నాడు.

"ఫరవాలేదులే. లోపలికిరా" అన్నాడు గోపాలం సంతోషంతో.

"ఎక్కడికో బయలుదేరినట్టుంది" అన్నాడు రామం వాసంతివైపు ప్రశ్నార్థకంగా చూస్తూ.

వాసంతి సంకోచంతో, "ఎక్కడికీలేదు. ఊరికే అలా తిరిగివద్దామన్నీ. అంతే. ఇంకోరోజు వెళ్ళవచ్చు రండి" అంది.

"సినిమాకా?"

"కామరా బాబూ లోపలికిరా—" అన్నాడు గోపాలం. రామం ఆదరంతో వాసంతివైపు చూస్తూ, "నేనూ వస్తాను రండి. అలా తిరిగివద్దాం" అన్నాడు.

"వద్దులే రామం" అన్నాడు గోపాలం.

"రండి వదినా. ఒక సంచి తీసుకోండి. అలా మార్కెట్టుదాకావెళ్ళి కూరగాయలు తెద్దాం" అన్నాడు రామం.

"ఒద్దు. మీరే వెళ్ళి తీసుకురండి" అంది వాసంతి.

"అలాగే చేద్దాం. మనమే తెద్దాం" అన్నాడు గోపాలం వెంటనే.

"వదినకు నిరాశ కలిగించలేను" అంటూ రామం తానే ముందుకువెళ్ళి, "సంచి ఏది వదినా" అన్నాడు.

ఇక విధిలేక వాసంతి లోపలికివెళ్ళి సంచి పట్టుకొనివచ్చింది. ఇంటికి తాళంవేసి ముగ్గురూ బయలుదేరారు.

తన భర్త అంత చలాకీగా మాట్లాడగలడని వాసంతికి తెలిసివచ్చింది అప్పుడే. గోపాలం నవ్వుతూ సరదాగా కబుర్లు చెప్పుతూ నడుస్తున్నాడు. వాసంతి నిదానంగా అడుగులు వేస్తోంది.

"చాల్లేరా బాబూ. నీ దగ్గర బోర్ కొట్టించు కోవటం ఉండనే ఉంది" అంటూ వాసంతివైపు తిరిగాడు రామం.

"మీకు ఏం కూరగాయలు కావాలి?"

"ఏదయినా సరే"

"మీకేది ఇష్టమో చెప్పండి"

"ఆయనకు బీన్స్ ఇష్టం"

"వాడిసంగతి నేను అడగలేదమ్మా. గడ్డికూర వండిపెట్టినా మాట్లాడకుండా తినేస్తాడు. మీకేం కావాలని అడుగుతున్నాను."

వాసంతి చిరునవ్వు నవ్వి తలెత్తి రామంవైపు చూసి అడిగింది.

"మీకు?"

"నాకా?" ఏం నా కిష్టమైన కూరలు వండి భోజనానికి పిలుస్తారా?"

"ఆ"

# ఆకర్షణ

"అబ్బ, ఒక్కపూటన్నా హోటల్ భోజనం తప్పింది. సరే. రేపెలాగూ ఆదివారం. ఆఫీసుకు సెలవు. పదకొండు గంటలకంతా భోజనానికి హాజరవుతాను."

"అలాగే రండి" అంది వాసంతి నిండుమనసుతో.

ఇక అప్పటినుండి రామం కబుర్లకు అంతు లేకుండా పోయింది. "నాకు బీన్స్, బంగాళాదుంపలు, బఠాణీ అన్నీ వేసి కూటుచేస్తే చాలా ఇష్టం. మరి వడియాలు......

రామం గోపాలాన్ని పూర్తిగా మరిచిపోయినట్టే కనిపించింది. గోపాలం రామాన్ని తనవైపు త్రిప్పుకోవడానికి, "ఈమారు ఎన్నికల్లో చాలా గొడవే అయ్యేటట్టు వుందిరా" అన్నాడు.

"ఎన్నికల్ని గంగలో కలవమను. కూటుమధ్యలో

---

**సర్వరు 'ఖాతాదారు' ముందు ఇడ్లీ ప్లేటు పెట్టి, "మరో ప్లేటు చచ్చినా తీసుకురాను!" అన్నాడు.**

**"అదేమిటి పిండి అయిపోయిందా?" అని అడిగాడు ఖాతాదారు వెళ్ళిపోతూ.**

**"కాదు, వంటగదికి నిప్పంటుకుంది."**

---

ఎన్నికల గొడవెందుకోయ్? నిమ్మకాయి ఊరగాయి ఉంది కదూ వదినా?"

"ఉంది"

"దానితోపాటే టమాటో పెరుగుపచ్చడి"

పెళ్ళికాని బ్రహ్మచారి రామం; హోటలు భోజనంతో అవస్థపడుతున్నాడు. అందుకే గృహిణి చేతి వంట తినాలని ఆత్రుత పడుతున్నాడు.

"అన్నట్టు బట్టలకొట్టుకుకూడా వెళ్ళొద్దాం. దీపావళికి చీర తెమ్మని వ్రాసింది చెల్లాయి......"

"వచ్చే సంవత్సరం మీ ఆవిడనుండి ఉత్తరం రావాలి" అంటూ నవ్వింది వాసంతి.

రామం మాట మారుస్తూ, "ఇప్పుడు మీరు కట్టుకున్న చీర చాలా భావుంది. చెల్లాయికీ ఇలాంటి చీరె కొని తీసుకువెడతాను. తనూ మీలాగే సన్నగా, పొడుగ్గా, అందంగా వుంటుంది."

ఇలాంటి పొగడ్త వాసంతికి చాలా కొత్త. ఆ పొగడ్త విని ఆమె మనసులోనే చాలా సంతోషించింది. కొద్దిగా కంగారు పడిందికూడా. భర్త ఏమనుకుంటాడోనని.

కొంచెం గాబరాగానే భర్తవైపు చూసింది. గోపాలం కూడా అప్పుడే ఆమెవైపు చూశాడు — ఆమె ఎలాంటి చీర కట్టిందో చూద్దామని.

రామం గోపాలంతో మాట్లాడటమేలేదు. వాసంతితోనే ఎక్కువగా మాట్లాడుతూ నడుస్తున్నాడు. మార్కెట్లోకూడా తనే కూరగాయలు బేరంచేసి సంచి నింపాడు.

"ఏ మడమిమనిషివిరా భాయ్. కాలేజిలో చదువుతున్నప్పుడు ఆ సత్యభామ కారు తలుపుతీసి పిల్చినా వాడివి. ఆమె పుస్తకాలు మోసుకుని ఇంటికి తీసుకువెళ్ళేవాడివి. ఆ నీ 'శివశ్రీ' పెళ్ళానికి చూపెట్టక్కర్లేదూ?" అంటూ వాసంతి చేతిలోని కూరల సంచి తీసుకున్నాడు.

"సత్యభామ ఎవరు?"

"మాకు జూనియర్ వదినా. గోపాలం ఎలా ఆమె వెంటబడ్డాడనీ! మీ పాదాలకున్న అందంలో సగంకూడా ఉండేదికాదు. 'జూ' నుండి పారిపోయి వచ్చినట్టుండేది కదటరా?" అన్నాడు రామం గోపాలంవైపు చూసి.

గోపాలం వాసంతి పాదాలవైపు చూస్తున్నాడు నిజమే. ఆమె పాదాలు కోమలంగా ఉన్నాయి. నల్లటి ఎత్తుమడమల జోళ్ళు ఆమెపాదాలకు ఆభరణాల్లా శోభ నిస్తున్నాయి.

రామం పిలుపు విని గోపాలం ఈ లోకంలో దిగి, "ఆ......ఏమిటి" అన్నాడు.

"ఏమిట్రా ? సత్యభామను గురించేనా కలలు కంటున్నావ్?"

"ఛ, అవేం మాటలురా" అన్నాడు గోపాలం.

"ఏం భయమా?"

"అబద్ధాలెందుకురా?"

"ఏమి టేమిటి నేను చెబుతున్నవి అబద్ధాలా ? నాన్సెన్స్. సత్యభామలాంటి కవివదనను వర్ణిస్తూ, కవిత్వం రాయలేదూ? అదీ అబద్ధమేనా? పాపం. అపుడు నీకు నిజమైన సౌందర్యమంటే ఏమో తెలీదేమో. ఇప్పుడు తెలిసిందనుకుంటాను — పెళ్ళయ్యాక"

గోపాలం అపుడే వాసంతివైపు చూశాడు. దీపాల వెలుగులో మనమోహకంగా కనిపించింది వాసంతి అతడి కళ్ళకు.

పరధ్యానంగా "ఆ? ....... అవును" అనేశాడు చప్పున.

వాసంతి మృదువుగా నవ్వింది.

"అలా రా దారికి. వీడు ఎక్కువ ఆటలు ఆడకుండా చూసుకున్నవాడిని నేనేనమ్మా. ఆ కోతి పెళ్ళికాగానే ఆ గొడవ వదిలిపోయింది."

"బ్రతికాం......" అంటూ నిట్టూర్చింది వాసంతి.

"అంతటితో ఏమయిందమ్మా. తరువాత రుక్మిణివెంటబడ్డాడు. ఆ మహాతల్లి రూపంలో సత్యభామ అక్కయ్యే!"

"చాల్లేరా. పాత పురాణాలన్నీ లాగుతావెందుకు?" అన్నాడు గోపాలం చిరుకోపంతో.

"ఈయన పద్యాలుకూడా రాసేవారా? నాకు తెలియదే" అంటూ ఆశ్చర్యం ప్రకటించింది వాసంతి.

"ఆ! బ్రహ్మాండంగా రాసేవాడు. ఊ......రేపు పదకొండుకల్లా నేను భోజనానికి హాజరవుతాను...

వస్తాను. నా రూము ఇక్కడికి దగ్గరలోనే ఉంది.... పంచి తీసుకో......మళ్ళా వదినచేతి కిచ్చేందుకు...... నేను అలా కనుమరుగవగానే......దారిలో పోయే ఆడవారికి చూపే షివర్రీని ఇంట్లోని భార్యకు చూపడం తప్పేమీకాదు......" అంటూ సందు తిరిగాడు రామం.

గోపాలం పంచి తీసుకుని బయల్దేరాడు. రామం వెళ్ళగానే వా రిద్దరిమధ్యా మౌనం వ్యాపించింది. రామం ఇంటివరకువచ్చివుంటే బాగుండే దనిపించింది వాసంతికి.

ఆదివారం పదకొండుగంటలకు సరిగ్గా వచ్చాడు రామం.

"ఆకలి ...... ఆకలి" అంటూనే వంటగదిలోకి వచ్చాడు.

"వదినా, వంటయిందా?"

"ఆఁ, అయింది."

"అయితే వడ్డించండి" అంటూ తనే వెళ్ళి గోపాలాన్ని లాక్కుని వచ్చాడు.

వాసంతి ఇద్దరికీ అరిటాకులువేసి వడ్డించింది. రామం వంటను మనసారా పొగడుతూ భోంచేస్తున్నాడు.

చేసినవంట నెవరైనా పొగడటంకూడా వాసంతికి క్రొత్త విషయమే. వంచిన తల పైకెత్తకుండా చేతిలో ఓ పుస్తకం పట్టుకుని, ఏం వడ్డించా రన్నదికూడా గమనించకుండా భోంచేయటమే గోపాలం పద్ధతి.

రామం కూడు రెండు మార్లు కలుపుకొని తృప్తిగా భోంచేశాడు. "ఈరోజు చేసిన భోజనం రుచి జ్ఞాపకంతో ఇంక వో నెలరోజులు హొటల్ భోజనం చేయగలను" అన్నాడు పెరుగూ అన్నం కలుపుకుంటూ.

"ఊరికే పొగడకండి" అంది వాసంతి సిగ్గుతో.

"పొగడ్త కాదమ్మా ఇది. నువ్వైనా చెప్పరా గోపాలం. వంచినతలపైకెత్తకుండా తినటమేకాని మాటలాడవేం?" అన్నాడు రామం.

"బాగుంది" అన్నాడు గోపాలం యాంత్రికంగా.

"సరేలే. రోజూ రుచి రుచిగా వండిపెడుతూంటే తినే నీకు దాని విలువేం తెలుస్తుంది? రేపు నాతో వచ్చి హొటల్లో భోంచేయి. అప్పుడుగాని నీకు ఇంటి భోజనం విలువ తెలిసిరాదు.

రామం భోంచేసి విశ్రాంతి తీసుకుని మధ్యాహ్నం కాఫీ, టిఫిన్ కానిచ్చి వెళ్ళాడు.

వెళ్ళేముందు వాసంతి దగ్గరకొచ్చి, "ఇకనుండి ప్రతి ఆదివారం మీ ఇంట్లో హాజరవుతాను. భోజనం, టిఫిన్ రెడీగా ఉంచండి" అన్నాడు.

"అలాగే! తప్పకుండా రండి" అంది వాసంతి.

అప్పటినుండి వాసంతి హృదయం అతృప్తితో మండసాగింది. భర్త అలక్ష్యం, ఔదాసీన్యం, అనాదరణలను ఇంతవరకూ ఎలాగో సరిపుచ్చుకుంటోంది. కాని రామం హాస్యం, కలుపుగోరుతనం ఇవి విన్నాక వాసంతికి తన ఈ జీవితంలో ఏదో లోటు వుంది అనిపించసాగింది. గోపాలం ఇంట్లోవున్న భార్య సౌందర్యాన్ని, స్నేహాన్ని గమనించేవాడేకాదు. ఆమె మీద స్వామిత్వాన్ని ధర్మశాస్త్రమే తనకు భుక్తం చేసినందువల్ల అతడికి తన భార్యతో ఏ విధమైన ఆసక్తి, ఆకర్షణ, శ్రద్ధ మిగలలేదు.

అప్పటినుండి ప్రతిఆదివారం రామంవారి ఇంటికి వచ్చేవాడు. అతడి రాకకోసం ఆమె కూడా ఎంతో ఆత్రుతతో ఎదురు చూసేది. మొదటవున్న సంకోచం పోవడానికి ఎక్కువ రోజులు పట్టలేదు. అతడితో స్నేహితురాలిలా, ఆప్తురాలిలా, చెల్లెలిలా ప్రవర్తించేదామె.

ఒక్కోసారి అతడితో, "మీ కాబోయే భార్య చాలా అదృష్టవంతురాలని ఇప్పుడే రాసిస్తాను. ఆమె ఒక్కక్షణం కూడా విసుగు చెందకుండా చూసుకోగలరు" అనేది.

"అలాగా అక్కయ్యా. నేను అంత సంపన్నుడినని నాకే ఇంతవరకూ తెలియదే" అనేవా డతడు.

ఒక్కోమారు రామం సంసారం ఎంత ఆనందమయంగా, తృప్తికరంగాఉంటుందోవూహించేదామె.

---

వారసత్వపు ఆస్తికోసం పేరిశాస్త్రి దావావేశాడు. అతడు కోర్టు గదిలోకి వెడుతుండగా ప్రతివాది వెంకటావధాని ఎదురయ్యాడు.

"ఆ ఎదురుగా కూర్చున్న వారేనాసీ తరఫున సాక్షులు" వెంకటావధాని దిగులుగా అడిగాడు.

"అవున"నిబ్బురవూపాడు పేరిశాస్త్రి.

"అయితే ఇంకేం! నీవు తప్పకుండా గెలుస్తావు. వెనుక రెండు కేసులలో వీళ్లు నా తరఫున కూడా సాక్ష్యం చెప్పారు!" వెంకటావధాని నిస్పృహతో అన్నాడు.

ఎం. వరహాలరావు (మపరం)

---

రాను రాను గోపాలం ఇంట్లో ఉన్నా లేకపోయినా రామం వచ్చేవాడు. కబుర్లు చాలనిపిస్తే చదరంగం, కేరం ఏదయినా ఆటలు ఆడేవారు. గోపాలం ఇంట్లో ఉన్నా కూడా ఈ ఆటల్లో పాల్గొనేవాడు కాదు. ఏదో పుస్తకం చేతబట్టుకుని కూర్చునేవాడు.

గోపాలాన్ని ఆటలోకి దించడానికెంతో ప్రయత్నించేవాడు రామం. వాసంతి కూడా రమ్మని బలవంతంచేసేది. కాని గోపాలం వచ్చేవాడుకాదు. కాలేజీలో చదివేటప్పుడు గోపాలం చదరంగం 'ఛాంపియన్' అనిపించుకున్నవాడు. అలాంటివాడు ఇప్పుడు వాసంతి "ఏమండీ, ఇలా చూడండి. ఈ గుఱ్ఱం కాపాడుకోగలమేమో" అంటే, అటువైపు చూడనైనా చూడకుండా 'నాకు తెలీదు' అనేవాడు.

"అతడి నేమడుగుతా వక్కయ్యా. సత్యభామ వెంటబడటం తెలుసు వాడికి. ఆమెగారికి టేబుల్ టెన్నిస్ నేర్పడంకోసం కాలేజి ఎగ్గొట్టడం తెలుసు. ఇప్పుడు మీ రడిగితే తెలియదంటాడు. తన జ్ఞాన భండారాన్నంతా సత్యభామ కోసమే ఖర్చు పెట్టేసి నట్టున్నాడు!" అంటూ గోపాలాన్ని ఏడిపించేవాడు.

"సత్యభామకు ఇంకా ఏమేం నేర్పారు?" అని అడిగేది వాసంతి కుతూహలంతో. కొంటెగా.

"ఎన్నడుగుతా వక్కయ్యా? కేరం, చదరంగం, టేబుల్ టెన్నిస్, అవ్‌లెటర్సు వ్రాయటం ఎన్నో నేర్పాడు. ఆ మహాతల్లిని వర్ణిస్తూ కావ్యాలు గూడా రాశాడు. ఆమె పెళ్లయ్యాక తగలెట్టేశాడనుకో. అన్నట్టు అక్కయ్యా. వీ డెప్పుడైనా మిమ్మల్ని మెచ్చుకున్నాడా?"

"............"

"ఒరేయ్ గోపాలం. చెప్పరా. నీ సత్యభామ మా అక్కయ్యంత బాగుందటరా?"

రామానికి మొదట గోపాలం అన్నయ్యకాగా వాసంతి వదిన అయింది. క్రమేణా స్నేహం ఎక్కువయినకొలది వాసంతి దగ్గర అక్కయ్యగానూ, గోపాలం దూరపు బావగానూ మారిపోయారు.

ఒకరోజు ఆఫీసునుండి వచ్చాక అతి శాంతంగా ఒక పిడుగులాంటి వార్త నందించాడు గోపాలం వాసంతికి. అది రామం ట్రాన్సఫర్.

గోపాలం ఈ విషయం చెప్పిన రోజున వాసంతికి భోజనం సహించలేదు. నిద్ర కూడా పట్టలేదు.

మరునాడు ఇంటికి వచ్చిన రామం మొహం కూడా వాడిపోయివుంది.

"అక్కయ్యా, నాకు ట్రాన్స్‌ఫర్ అయింది" అన్నాడు.

"తెలిసింది" అంది వాసంతి బలవంతపు చిరునవ్వును పెదవులపైకి తెచ్చుకుని.

అతడు వెళ్ళేరోజు దగ్గరపడింది. అతడికి పిండ్వంటలు విందుచేసి అతడికి ఇష్టమయిన పదార్థాలన్నీ చేసి వడ్డించింది.

రామం "వస్తానక్కయ్యా. మరిచిపోకండి" అన్నాడు కళ్ళలో నీరు, పెదవులపై చిరునవ్వుతో.

రామం వెళ్ళిపోయాక వాసంతికి చాలా విసుగనిపించేది. ఏమీ తోచేదికాదు. రోజులు గడవటమే దుర్భరంగా వుండేది. మరీ విసుగనిపించినపుడు 'ఇప్పుడు రామం వుంటే' అనుకునేది. ఇలా అనిపించడం రోజుతో వందమార్లయినా అయ్యేది. కేరంబోర్డు, చదరంగంబల్లా మూలపడ్డాయి. మళ్ళీ ఇంటిలో పూర్వపు గంభీరమౌనమే వ్యాపించింది.

ఆమౌనాన్ని చీల్చి దంపతుల సంభాషణలకు అవకాశమిచ్చింది రామంపెళ్ళి శుభలేఖ.

శుభలేఖ వచ్చినపుడు గోపాలం ఇంట్లోలేడు. అతడి రాకకోసం ఆత్రుతతో ఎదురు చూసింది వాసంతి. అతడు ఆఫీసునుండి రాగానే "మన రామూకి వచ్చేనెలలో పెళ్ళట" అంది.

"ఎవరికి?" అన్నాడు గోపాలం పరధ్యానంగా.

"అదే రామం......సత్యభామ గురించి చెప్పేవాడే వారికే......"

వాసంతి వ్యంగ్యాన్ని అర్థం చేసుకోనట్టే 'సరే' అన్నాడు గోపాలం.

రామం చేపట్టబోయే ఆ అదృష్టవంతురాలిని చూడాలన్న కాంక్షతోఉంది వాసంతి. "వెడదామా" అంది ఉత్సాహంతో.

"ఉత్తరమైనా రాలేదే! ఎలా వెళ్ళటం?"

"తప్పకుండా రేపో, ఎల్లుండో వస్తుంది. రామం ఈ విషయంగురించి ఉత్తరం రాయకుండా ఉండడు" అంది వాసంతి. ఆమె సరిగ్గానే వూహించింది. ఆ మరునాడే రామం ఉత్తరం వచ్చింది. కవరుమీద గోపాలంపేరువున్నా లోపల ఇద్దరికీ వేరో ఉత్తరం ఉంది.

"తప్పక రావాలి అక్కయ్యా. గోపాలాన్ని లాక్కుని రండి. తను బద్ధకస్థుడు. తనంతట తాను బయలు దేరాడు, మీరే అతన్ని వెళ్ళదీసుకురావాలి. తప్పక రావాలి......" అంటూ రాసిందే మళ్ళీ మళ్ళీ వ్రాశాడు.

వాసంతికి రామం పెళ్ళికి వెళ్ళాలనిఉంది. కాని శలవు దొరకని కారణంచేత గోపాలానికి రావటం వీలుపడదని తేలిపోయింది. వాసంతి ఉత్సాహం, ఆత్రుత ఎంత తీవ్రంగా ఉందంటే గోపాలం కూడా అది గమనించి, "కావాలంటే నువ్వే వెళ్ళిరా" అన్నాడు.

"మీరు రాకపోతే నేనూ వెళ్ళను" అంది వాసంతి సెలవివ్వని గోపాలం బాస్‌ని మనసులోనే తిట్టుకుంటూ.

గోపాలం పెళ్ళికి కానుక, గ్రీటింగ్స్ పంపాడు. స్నేహితుడికి, దానికి థ్యాంక్స్ తెలుపుతూ, దానికి తోడు బోలెడు తిట్లతోనూ, ఆక్షేపణలతోనూ రామం ఉత్తరం రాశాడు.

"పెళ్ళికి ఎందుకురాలేదు ? నువ్వు తలచుకుంటే వచ్చేవాడివే. నువ్వు రానందుకు నేనంతగా బాధపడలేదు. కనీసం అక్కయ్యనన్నా పంపలేకపోయావే? నీ స్వభావమే అంత. సత్యభామకు పెళ్ళయినపుడు మాత్రం కాలేజి ఎగ్గొట్టి ఎంతదూరముందో కూడా తెలియని నరకపు దారిగుండా వెళ్ళటానికి మాత్రం వీలయిందీ? నా పెళ్ళికి వందమైళ్ళు రాలేకపోయావన్నమాట......"

గోపాలం ఉత్తరం చదివి వో చిరునవ్వు తీరుకున్నాడు.

ఎక్కడో వందమైళ్ళ దూరానవున్న రామం సంసారాన్నిగురించి వాసంతి మనసులోనే ఎన్నెన్నో చిత్రాలు చిత్రించుకునేది.

"రామం ఇప్పుడు ఎలా వుంటాడో! అతని భార్య ఎంతో పుణ్యం చేసుకుంది. ఎప్పుడూ పొగడ్త, వదనం, కబుర్లు, హాస్యం.....ఉ......అయినా అన్నిటికీ పెట్టి పుట్టాలి. ఏదీ ఊరికేరాదు. ఇప్పుడు వో బిడ్డకూడా పుట్టి ఉండవచ్చు. పెళ్ళయి రెండేళ్ళు కావస్తోంది" ఇలాగే ఆలోచిస్తూ వుండేది వాసంతి.

ఒకరోజు గోపాలం ఇంటికివచ్చి కాఫీ, టిఫిన్ ముగించి పడక్కుర్చీలో కూర్చుని తాపీగా పేపరు మడత విప్పుతూ వాసంతి అనుకోని విషయం చెప్పాడు.

"రామానికి మళ్ళీ ఇక్కడికే ట్రాన్స్‌ఫర్ అయింది. డ్యూటీలో జాయినయి వారం రోజు లయింది.

"ఓహో! నిజం? ఒకరోజు వాళ్ళింటికి వెళ్ళాలి."

"వెడదాంలే" నిరుత్సాహంగా అన్నాడు గోపాలం.

# ఆకర్షణ

"ఎప్పుడు వెడదాం?" భర్త నిరుత్సాహాన్ని గమనించకుండా అత్యుత్సాహంతో అడిగింది వాసంతి.

"ఇంకా ఇప్పుడేగదా వచ్చాడు. ఇల్లు ఎక్కడో ఏమిటో కనుక్కుంటాను. తరువాత వెడితేపోతుంది.

"అతన్నే ఇక్కడికోసారి రమ్మనండి."

"ఊఁ"

"పాపా యనుకుంటాను?"

"కాబోలు. అలా చెప్పినట్టే జ్ఞాపకం......"

"ఇక్కడి కెందుకు రాలేదట?"

"పిల్లాడికి వంట్లో బాగాలేదని చెప్పినట్టే జ్ఞాపకం......"

---

నరసింహంగారిని డాక్టరు జాగ్రత్తగా పరీక్షచేసి "కొంత కాలం పాటు మీరు పిండిపదార్థాలు, మిఠాయి తినటం మాని, రోజుకి ఒక్కటంటే ఒక్కటే చుట్ట తాగాలి." అని సలహా చెప్పాడు.

పదిహేను రోజుల తరువాత కొన ఊపిరితో నరసింహంగారు మళ్లీ డాక్టరు దగ్గరు వెళ్లారు. అమ్మో! పిండిపదార్థాలు, మిఠాయి తినకుండా ఉండటం కష్టమనిపించలేదు గాని, అలవాటులేని ఆ చుట్ట తాగలేక చస్తున్నాను." అయన డాక్టరుతో మొత్తుకున్నారు.

కె. వి. సదానందం (కాకినాడ)

---

"రేపు మనమే వెడదామా?"

"ఊఁ" అంటూ మళ్ళీ పేపర్లోకి తలదూర్చాడు గోపాలం.

మరునాడు సాయంకాలం గోపాలం వచ్చేసరికి వాసంతి బయల్దేరడానికి రెడీగా ఉంది.

కాఫీ, టిఫిన్ అయ్యాక, "ఇక వెడదామా" అంది ఆత్రుతగా.

"ఎక్కడికి ?"

గోపాలం క్రిందటిరోజు సంభాషణ నప్పుడే మరిచిపోయాడు.

"రామం ఇంటికి"

"రేపు వెడితే ఏం? మనం వస్తామని చెప్పలేదే. ఇంట్లో వుంటాడో లేదో?"

"అతడు లేకపోయినా భార్యా, పిల్లాడూ వుంటారుగా. వారినే చూసివద్దాం. పదండి. ఈరోజు వెళ్ళి తీరాల్సిందే. బయల్దేరండి" అంటూ తాళం కప్ప చేతిలోకి తీసుకుంది వాసంతి.

ఇక విధిలేక బయల్దేరాడు గోపాలం. ఇద్దరూ బస్సు ఎక్కారు. వాసంతి రామం సంసారచిత్రాన్ని, అతి సుందరంగా, రంగు రంగులతో చిత్రించుకుంటోంది.

వెన్నెల్లో విహరించే రామం, అతని భార్య, పెళ్ళాంతో కబుర్లు చెప్పే రామం, ఆమెతో సరసమాడుతున్న రామం, ఎప్పుడూ నవ్వే దంపతులు, కలకలలాడే కాపురం.....

వాసంతి స్వప్నం ఇంకా పూర్తి కానేలేదు. గోపాలం' 'ఈ స్టాపింగ్‌లోనే దిగాలి మనం" అన్నాడు.

వాసంతి తేరుకుని బస్సు దిగింది. ఇద్దరూ రామం ఇంటివైపుగా నడిచి వెళ్ళారు. ఇంటికి వేసిన పెద్ద తాళంకప్ప దంపతులకు స్వాగతమిచ్చింది.

"ఇంట్లో ఒక నిమిషమైనా ఉంటాడా రామం? భార్యనీ, బాబునూ తీసుకుని ఏ సినిమాకో పార్కుకో వెళ్ళిఉంటాడు."

"మనం ముందుగా చెప్పివస్తే బావుండేది" అంది వాసంతి నిరాశతో.

"అవును. నువ్వే తొందరపెట్టావు. ఇప్పుడేం చేద్దాం?"

"ఇహ చేసేదేముంది? వెళ్ళిపోదాం. రేపు అతన్నే మనింటికి రమ్మని చెప్పండి"

"సరే. పోదాంపద"

ఇద్దరూ వెనుదిరిగి పదడుగులు వేసేసరికి రామం పిల్లాడి నెత్తుకున్న అతడి భార్య రావటం కనిపించింది. లీల సుమారు ఎనిమిది నెలల పిల్లాడిని ఒక చేతితో ఎత్తుకుని, ఇంకో చేతితో మందు సీసాలున్న సంచి పట్టుకుని నడుస్తోంది. నలతగావున్న పిల్లవాడు చంకలో నిలవక, తన చిన్న పాదాలతో తల్లి నడుమును తన్నుతూ ఏడుస్తున్నాడు.

లీల పిల్లవాడిని సమాధానపర్చడానికి సతత ప్రయత్నం చేస్తోంది. రామం హాయిగా సిగరెట్ పీలుస్తూ, వంటరిగా ఉన్నట్టుగానే నడుస్తున్నాడు. కేవలం ఆమె కాపలాకోసమన్నట్టుగానేనడుస్తున్నాడు.

వాసంతీ గోపాలాన్ని చూడగానే చేతిలోని సిగరెట్ పారేసి ముందుకువచ్చి, "ఇప్పటికి గుర్తుకొచ్చానా అక్కయ్యా?" అన్నాడు రామం ఉత్సాహంగా.

"మీ భార్యను తీసుకొని మీరే రాకూడదా ఏమిటి? మీ ఇల్లెక్కడో తెలియకనే రాలేదనుకోండి" అంటూ ఆక్షేపించింది వాసంతి.

"రావాలనే అనుకున్నానుకాని బాబుకు వంట్లో బాగాలేదు. అన్నట్టు మీరు తాళం కప్ప చూసే వస్తున్నారల్లే వుంది! ఆ......ఈమె నా భార్య లీల..... లీలా, వీరు నా స్నేహితులు గోపాల్, వారి భార్య వ్లన్ నా అక్కయ్య."

"నమస్తే" అంది వాసంతి. లీల పిల్లాడిని సమాధానపర్చటంలో నిమగ్నురాలైంది.

"ఆ సంచి ఇలా తెండి" అంటూ వాసంతి లీల చేతిలోఉన్న సంచి తీసుకుంది. అసలే మోయలేక బాధపడుతోందేమో ఎక్కువ చెప్పించుకోకుండానే సంచి వాసంతి చేతికిచ్చి, "మీకు శ్రమ నిస్తున్నాను" అంది.

"ఏం ఫరవాలేదు. ముందు మీరు బాబును సముదాయించండి."

"మీరు తీసుకున్నారేమిటి? నేను తీసుకొస్తాను ఇవ్వండి" అంటూ రామం వాసంతి చేతిలోని సంచి కోసం చేయి చాచాడు.

పొంగివచ్చే నవ్వు నతి కష్టపడి ఆపుకుంటూ సంచి ఇచ్చేసింది.

అందరూ రామం ఇల్లు చేరారు. లీల చంకలో బిడ్డ నెత్తుకుని తాళం తీయటానికి ప్రయత్నిస్తోంది. బాబు ఎగిరెగిరి పడుతున్నాడు. రెండో చెయ్యిలేందే తాళం తీయటానికి వీలు పడేటట్టు లేదు. కానీ రామం ఆపకుండా వాగుతూనే వున్నాడు.

"చూడరా గోపాల్. మీ ఇంటికి వద్దామనే అనుకున్నాను. కాని వీలుపడలేదు. నీకోసం కాకపోయినా నా అక్కను చూడటానికయినా వద్దామనుకున్నాను. ఏమిటక్కయ్యా, మీరు కూడా నన్నే అంటారా?"

వాసంతి రామం మాటలను విననుకూడా వినలేదు. ఆమె లీలచేతిలోని తాళాలగుత్తి తాక్కుని తాళం తీసే ప్రయత్నంలోవుంది.

అందరూ లోపలికి వెళ్ళారు.

లీల బాబుని ఉయ్యాలలో పడవేసి 'ఇపుడే వస్తాను' అంటూ వంటింటివైపు వెళ్ళింది.

"అక్కయ్యకు కాఫీ ఇవ్వు" అని అక్కడినుండే ఆజ్ఞ జారీ చేశాడు రామం.

లీల లోపలికి వెళ్ళింది. తల్లి చంకనుండి దింపి ఉయ్యాలలో పడుకోబెట్టగానే బాబు గట్టిగా ఏడవ నారంభించాడు.

తన కబుర్లకు అడ్డం తగిలిన బాబు ఏడుపు విని రామం గట్టిగా, "లీలా, బాబు ఏడుస్తున్నాడు. వాడిని సముదాయించు. అన్నట్టు అక్కయ్యా! మీ చేతికూడు తిని చాలా రోజులయింది. ఇంకో రోజు వస్తానది తినటానికి...."

"వస్తాను. కాదు, వస్తాము అనండి" అంటూ నవ్వుతూ వాసంతి అతడి మాటను సరిదిద్దింది

రామం సంతోషంగా, "అలాగే తప్పకుండా వస్తాము. అన్నట్టు లీలా! నువ్వు, అక్కయ్యా దగ్గర నేర్చుకోవలసినవి చాలా ఉన్నాయి. అందులోనూ వంట విషయంలో చాలా......ఇపుడు హొటల్ భోజనమే నయమనిపిస్తోం దక్కయ్యా.....లీల చేతి వంట రుచి చూశాక......" అంటూ గట్టిగా నవ్వాడు. లీల మాట్లాడకుండా ఉయ్యాల వూపుతోంది.

"పాపం ఇపుడే నేర్చుకుంటున్నారల్లేవుంది. నేనూ అంతే. మొదట్లో బాగా పాడు చేసేదాన్ని. ఇప్పుడు నయం" వాసంతి లీల పక్షం వహించి మాట్లాడింది.

లీల కృతజ్ఞతతో, "అవు నక్కయ్యా! పెళ్ళయ్యే దాకా కాలేజీలోనే సరిపోయింది. పెళ్ళయ్యాక ఎక్కువరోజులు ఇక్కడలేను. పుట్టింటికి వెళ్ళిపోయాను. అలా అయి ఇపుడే నేర్చుకుంటున్నాను" అంది.

"అక్కయ్యకి మాటల్తోనే కడుపు నింపేస్తావా. లేకపోతే కాఫీ ఇచ్చేదుందా?"

లీల ఉయ్యాల వదిలిపెట్టింది. బాబు మళ్ళీ ఏడవటం మొదలెట్టాడు. రామం కబుర్లకు అంతమే లేనట్టుంది.

లీల నిస్సహాయంగా నిల్చుంది. వాసంతి లేచివచ్చి ఉయ్యాల వూపటానికి మొదలెట్టింది. బాబు ఏడుపు మానాడు. లీల కాఫీ కాచటానికి లోనికి వెళ్ళింది.

వాసంతి ఉయ్యాల ఊపటం చూసి రామం నొచ్చుకుంటూ, "ఏమి ఆడవాళ్ళురా బాబూ. అపురూపంగా ఇంటికి వచ్చిన వాళ్ళ చేతితో పని చేయిస్తారు. వదలండి. నేను ఊపుతాను" అన్నాడు.

"అక్కర్లేదు. నేను ఊపుతానులెండి" అంది వాసంతి. లీల కాఫీ తెచ్చి అందరికీ ఇచ్చింది. అప్పటికి బాబు నిద్రపోయాడు. వాసంతి అప్పుడే లీల వైపు పరీక్షగా చూసింది. లీల అందమైన యువతి అవటానికి సందేహమేమీలేదు. రామం అభిరుచిని వాసంతి మనసులోనే మెచ్చుకుంది.

---

ఇద్దరు బాల్యస్నేహితులు చాలా కాలం తరువాత మళ్లీ కలుసుకున్నారు. "ఏరా! ఏం చేస్తున్నావేమిటి? కులాసా యేనా?" ప్రశ్నించాడు ఒకడు రెండవ వాణ్ణి.

"ఏం చెప్పనురా! మా ఆవిడ చచ్చిపోయింది; మా అబ్బాయికి పిచ్చి ఎత్తింది. నేను డబ్బు వేసుకున్న బ్యాంకు దివాలా తీసింది. నా పళ్ళన్నీ వూడిపోయాయి."

"అదేపాపం!"

"ఇంతకూ నువ్వేం చేస్తున్నావ్?"

"ఆఁ ఏముందీ! ఇదివరకు నుంచీ చేస్తున్న పనే. అదృష్టం బాగు పరిచే తాయిత్తులు అమ్ముతున్నాను!"

రోహిణీకుమార్ (మద్రాసు)

---

కాఫీ తాగుతూ రామం అడిగాడు, "అక్కయ్యా లీల ఎలా వుంది. మీకు నచ్చిందా?"

"మీరు అదృష్టవంతులు. లీల లక్ష్మిలా వున్నారు"

"నా అక్కయ్యకన్నా బావుందా లీల?"

"మీ అక్కయ్యను నేను చూడలేదే" అంది వాసంతి.

"హాస్యం కాదక్కయ్యా. నాకు వేరే అక్కయ్య లేదు. మీరే......"

"అలాగా...... ఛ, నే నెక్కడ? తనెక్కడ? నేను మొరటు మొరటుగా వున్నాను. లీల నాజూగ్గా, దంతపుబొమ్మలా వున్నారు. కానీ......" వాసంతి దీర్ఘంతీసింది.

"కాని....కాని ఏమిటి?"

తన భార్య అందంలో వాసంతి ఏ లోకనిపం పెట్టిందోనని కలవరపడ్డాడు రామం.

"కాని......లీలకు ఇంకా మంచి భర్త దొరకాల్సింది" అంటూ నవ్వింది వాసంతి. ఆమె నవ్వుతో జత కలిపారు లీలా గోపాలంలు.

"నిజం చెప్పావు వాసంతి" అన్నాడు గోపాలం.

రామం కొంచెం చిన్నబుచ్చుకుని, "మహ, మహ నువ్వు చెప్పిన దానిలోని నిజానిజాలు అలా వుంచు. నీకు అక్కయ్యలాంటి పెళ్ళాం దొరకకుండా ఉండాల్సింది. నీకా సత్యభామ సరి" అన్నాడు.

వెళ్ళేటప్పుడు తాంబూలంలో కొబ్బరికాయ పెట్టి ఇచ్చింది లీల వాసంతికి.

"కొబ్బరికాయి వద్దు లీలా" అంది వాసంతి.

"అలా అనకండి. ఫరవాలేదు తీసుకోండి" అంటూ బలవంతం చేసింది లీల.

తన మనస్సు నొప్పించటాని కిష్టంలేక వాసంతి ఆ కొబ్బరికాయ పుచ్చుకుంది.

రామం "నా చేతి కివ్వండి. నేనే తెస్తాను ఇంటి వరకూ" అన్నాడు.

"వద్దు. లీల ఒక్కరే అయిపోతారు. చీకటి కూడా పడిపోయింది."

"మరేం ఫరవాలేదు. తన కదంతా అలవాటయిపోయింది. నేను క్లబ్బునుండి రావటానికే రాత్రి తొమ్మిదవుతుంది."

వాసంతి లీలదగ్గరకు వెళ్ళి, "రామం వాహా కబుర్లు చెప్తాడుకదూ?" అన్నది.

"లేదండి. అసలు మాట్లాడటానికి ఆయన ఇంట్లోనే వుండరు. క్లబ్బుకో లేకపోతే ఫ్రెండ్స్‌తో సినిమాకో వెళ్ళి రాత్రి లేటుగా వస్తారు. అసలు ఇంతగా మాట్లాడుతారని నా కివాళే తెలిసింది" అంది లీల బెంగగా.

"ఇహ వస్తామండి. మీరు మీవారిని కూడా తీసుకుని మా ఇంటి కోమారు రండి" అంటూ సెలవు పుచ్చుకుంది వాసంతి లీలదగ్గర.

రామం వాళ్ళతోబాటు కొంచెందూరం వెళ్ళాడు. తరువాత వాసంతి బలవంతంగా, "మీరు ఇంటికి వెళ్ళండి. లీల ఒక్కరే వున్నారు. బాబుకు వంట్లో బాగాలేదు కూడా. మీరు తోడుగావుంటే ఆమెకు కొంచెం ధైర్యంగా వుంటుంది" అంటూ వెనక్కు పంపివేసింది. భార్యాభర్త లిద్దరూ మౌనంగా ఇల్లు చేరారు.

మౌనంగానే భోజనాలయ్యాయి. భోజనం కాగానే గోపాలం 'నాకు నిద్రవస్తోంది' అంటూ పడుకున్నాడు.

వాసంతి కూడా ఏదో డ్రామా పుస్తకం తీసుకుని చదవటానికి మొదలెట్టింది. ఐదు నిమిషాలు చదివి భర్తతో......

"వినండి! నాటకకారుడు ఈ వాక్యం ఎంత బాగా రాశాడో.....పురుషుడికి ఒక స్త్రీపై ఆకర్షణ ఆమె భార్య అయ్యేవరకేనట. కాని పెళ్ళయినా స్త్రీ జాతిమీదఆకర్షణ నశించదట. కాని చేపట్టిన భార్యలో మాత్రం ఆకర్షణ లోపిస్తుందంట. ఇది వాస్తవం కదూ? ఏమంటారు?"

గోపాలం జవాబు చెప్పలేదు. అప్పటికే అతడు నిద్రాదేవి వడిలో పడుకుని కలలుకంటున్నాడు. ★